నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
శనివారం 21, జూన్ 2025 పేజీలు - 8



## సమీక్ష సమావేశాలకు పూర్తి సమాచారంతో రావాలి

### - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

బక్కి వెంకటయ్య చైర్మన్, 5 మంది సభ్యులు తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఎస్సి ఎస్టి వారి సమీక్ష సమావేశమునకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరగబోయే సమీక్ష సమావేశమునకు వివిధ శాఖల జిల్లా అధికారులతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్కి వెంకటయ్య చైర్మన్, 5 మంది సభ్యులు తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఎస్సి, ఎస్టీ వారి సమీక్ష సమావేశమునకు సంబంధిత శాఖ అధికారులు సరైన జాబితా, పూర్తి సమాచారంతో రావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ ద్వారా అమలు జరిగే పథకాల పై 2024-2025, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబందించిన పూర్తి సమాచారం తయారు చేసుకొని సమావేశంకు సకాలంలో హాజరు కావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు...
వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వస్తే

## ప్రభుత్వం సహకారాలను అందిస్తుంది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన సహాయ, సహకారాలను ప్రభుత్వ సంస్థల ద్వారా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని టిటిడిసి కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త సహకారంతో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా) సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక మహిళా సంఘాల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులు ఒక్కొక్కరుగా కాకుండా, ఒక సంఘంగా ఏర్పడి, ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి సంఘాలుగా ఏర్పాటై వివిధ రకాల యూనిట్ల తో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లయితే రుణాలతో పాటు,

మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### - మున్సిపాలిటీ, గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాల, పట్టణాల అభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో హెచ్ఎండిఏ నిధులు 7.90 కోట్ల రూపాయలు, మండలంలో పలు గ్రామాలకు 9.10 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగు నీటి వనరుల కోసం పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువలకు రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్లు కేటాయించిందని, మండల పరిధిలో కాలువల మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. మూసి లోకి మురికి నీరు రాకుండా 25 ఎస్‌టిపి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆశయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ప్రజాపాలనల్లో పట్టణం గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ప్రతి పేదవారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం త్రిఫ్ట్ పథకం కింద

మిగతా 2లో

## చండూరు మండల కేంద్రంలో భవిత కేంద్రం పనులను త్వరగా పూర్తిచేయాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



చండూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో చేపట్టిన భవిత కేంద్రం పనులను నాలుగైదు రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తూ శుక్రవారం ఆమె చండూరు మండల కేంద్రంలో భవిత కేంద్రం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ పిహెచ్‌సిలోని ఓపి, ఏఎన్‌సి రిజిస్టర్‌లను, ఇతర రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ప్రసవం కోసం వచ్చిన కేసులు, ఆస్పత్రి నుండి ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల వివరాలు పరిశీలించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పై చర్చించారు. అనంతరం పీహెచ్‌సి పరిధిలో ఎలాంటి మాతా, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీస్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రల పంపిణీ వంటివి చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డిలతో కలిసి ఏరియా ఆస్పత్రి కోసం చండూరు పెట్రోల్ పంపు పక్కన ఉన్న స్థలాన్ని

మిగతా 2లో

# ఆదర్శ పాఠశాలలో ఖాళీల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను హావర్లీ బేస్డ్ టీచర్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు కోరనైనది. పోస్టుల ఖాళీల వివరాలు పీజీటీ ఇంగ్లీష్-1,పిజిటి బోటనీ-1,పిజిటి పొలిటికల్ సైన్స్-1 పై మూడు పోస్టులకు సబ్జెక్టుల వారిగా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లకు పీజీ, బి.ఎడ్ అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 23- 6-2025 నుండి 25-6-2025 వరకు రెండు జతల జిరాక్స్ తీసుకొని పాఠశాల ప్రిన్సిపల్ కొర్ర శిరీష కి పాఠశాల పనివేళలో దరఖాస్తు చేసుకోగలరు.

# పేద ప్రజలకు అండ ఎర్ర జెండా

## సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలం తొమ్మిదవ మండల మహాసభ అధ్యక్ష వర్గంగా జమ్మలకోటయ్యను వివరించినాడు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు సుదీర్ఘమైనటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ ఆర్థిక సమానత్వం కోసం ఒక మనిషిని ఒక మనిషి దోపిడీ చేయాలని సమ సమాజం స్థాపన కోసం సిపిఐ పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని వారన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతం కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తూ సిపిఐ పార్టీ ముందు సాగుతుందని వారన్నారు. ఈ 100 సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ చేసిన త్యాగాలు ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకాల మీద ప్రజలను సమీకరణ చేసి పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ భారతదేశంలో అసమానతలు పోవాలంటే దోపిడి పోవాలంటే మన అసమానతలు లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని వారన్నారు.

# చందూరు మండల కేంద్రంలో భవిత కేంద్రం పనులను త్వరగా పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. నాలుగైదు రోజుల్లో పనులు పూర్తిచేసి అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతే కాక కేంద్రంలోని ప్రత్యేక అవసరాలున్న పిల్లలను పరిశీలించారు.పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్‌లో నిర్వహిస్తుండగా, 2 రోజుల్లో రేకుల షెడ్ నుండి పిల్లలను పక్కా భవనంలోకి మార్చాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణానికి చెందిన కార్ ఓనర్, డ్రైవర్ మహమ్మద్ ఇస్మాయిల్ అకాల మరణం చెందడంతో శుక్రవారం చిట్యాల కార్ అసోసియేషన్ సభ్యులు ఇస్మాయిల్ మృతికి సంతాపం తెలియజేస్తూ 17వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఇక ముందు కూడా చిట్యాల కార్ అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, ఉపాధ్యక్షులు అమరోజు వెంకన్న, కోశాధికారి నిరంజన్, ప్రధాన కార్యదర్శి విటల్, కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన శ్రీను, బూడిద శేఖర్, ఎస్.కె ఇబ్రహీం, అమ్మ రోజు మదన్, మేకల వెంకన్న, ఎస్.కె.జావేద్, జిట్ట వెంకన్న, జిట్ట దశరథ, పురం ప్రశాంత్, ఉయ్యాల రాజు, పోకల ఉదయ్, పిల్లి శ్రీకాంత్, ప్రసాద్, జిట్ట సాయి, కర్రె లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యం వెలికి తీయాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అనేక కౌశలాలు సామర్థ్యాలు ఉంటాయని వాటిని వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని భారతీయ విద్యా భవన్ అకాడమిక్ డైరెక్టర్ బండ రమాదేవి అన్నారు. శుక్రవారం శివనేనిగూడెం పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ సరిపడే అన్నీ నోటు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి మా పాఠశాల విద్యార్థులకు సేవలు అందిస్తున్నందుకు గాను వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్రా నరేందర్ రెడ్డి, గంగుల కృష్ణ, కొప్పుల ఉపేందర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవాలయం భూమి కౌలు వేలం



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని బేతవోలు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం భూమి కౌలు వేలం పాటను శుక్రవారం దేవాలయ ఆవరణలో నిర్వహించారు దేవాలయం భూమి23 ఎకరాలకు సంబంధించి కౌలు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నలుగురు రైతులు 25000 డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో రైతు వట్టికూటి నాగయ్య ఏడు లక్షల 5000 రూపాయలకు దేవాలయ భూమినికౌలు వేలం పాటలో దక్కించుకున్నారు రెండు సంవత్సరములకు సంబంధించి ఈ వేలం పాట ఉంటుందని దేవాలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు రైతులు రెమిడీల ఆనందరావు, జానకి రామాచారి, బిట్టు అనంతయ్య, లక్ష్మీనారాయణ, పెండెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)



లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి ,జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్, నాయకులు అనిరెడ్డి జగన్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి, కాసుల అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, భోగ భానుమతి విష్ణు, మోటె రజిత రాజు, తోట శ్రీనివాస్, గునిగంటి రమేష్, జిల్లా చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, హెచ్ఎం డిఏ, రాజ్ కుమార్, ఏఈ ఎంకన్న, పంచాయతీరాజ్ డిఈ దాసయ్య, ఏ ఈ దామోదర్, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, లింగస్వామి, వెంకటేష్, సాయిరాం, కుక్క స్వామి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గునిగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్, మక్తల నరసింహ, చింతకుంట్ల కృష్ణారెడ్డి, చేరాల సుధీర్ కుమార్, గ్యార సందీప్, కీర్తి సంజీవ, మేకల రామకృష్ణారెడ్డి, రావుల అనిల్, కట్కూరి లింగస్వామి, వంగూరి రాము, అంకం వినోద్, జింకల కుమార్, జయసూర్య, చేరాల మహేందర్, శ్రీకాంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సహకారాలను అందిస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపార నిర్వహణకు అవసరమైన మెళకువలు, పరిజ్ఞానాన్ని ఆయా సంస్థల ద్వారా అందించడమే కాకుండా పూర్తి సహకారం అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇదివరకే అనేక రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నందున వాటికి మార్కెటింగ్, బ్రాండింగ్‌తో పాటు, ఏ ప్రాంతంలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేస్తే మంచి ఆదాయం వస్తుందో, లాభసాటిగా ఉంటుందో అన్న విషయాలను అలీప్ సంస్థతో పాటు, వివిధ రకాల కంపెనీల సహకారాన్ని తీసుకొని వారికి తోడ్పాటును అందించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిద్వారా మహిళలే సొంతంగా ఒక కంపెనీని ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగవచ్చని ఆమె సూచించారు. అందువల్ల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు నూతన వ్యాపారాలు, యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఏపీడి.శ్రవణ్ కుమార్, అలీప్ సంస్థ సెక్రటరీ పద్మజ, కమిటీ సభ్యురాలు పద్మావతి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి లక్ష్మీ ప్రియ, ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రంలోని కొత్త కాలనికి చెందిన నల్ల జయమ్మ మరణించగా శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ వారి కుటుంబ సభ్యులు పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రం చెందిన మహమ్మద్ మెహబూబీ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, భిక్షపతి, నర్సింహులు, ప్రవీణ్, సత్తయ్య, రాజు, నాని, కొత్త కనకయ్య,గొళ్ళెన స్వామి, అవినాష్, చింటూ, విజయ్, సాయి మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



కోదాడ, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు షేక్ షమ్మీ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలో పండ్ల వ్యాపారస్తుడు షేక్ బడే బాబు శుక్రవారం అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్‌తో కలిసి వెళ్లి బడే బాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, బాబా, సున్ని, శేషు, నరసింహారావు, కరుణ, తాజ్ బాబా, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో వ్యక్తి మృతి

## తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండలంలోని దాచారం గ్రామంలో స్నేహశీలిగా పేరుపొందిన అండెం కరుణాకర్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్ద పాము కాటు వేయడంతో మృతి చెందాడు. ఈ సంఘటనతో దాచారం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. అండెం కరుణాకర్ రెడ్డికి భార్య బాలామణి, కూతుర్లు స్వాతి, శృతి కూతుర్లు ఉండగా పెద్దకూతురు స్వాతి గత పదిహేను సంవత్సరాల క్రితం మృతి చెందడంతో చిన్న కూతురు శృతి తండ్రికి తలకొరివి పెట్టి తన కన్న తండ్రి రుణం తీర్చుకుంది. కొడుకులు లేకపోవడంతో కూతురు తలకొరివి పెట్టడంతో గ్రామస్తులు కన్నీటి పర్యతం అయ్యారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.



# 4 కేజీల కణితిని తొలిగించిన నిర్మల ఆసుపత్రి వైద్యులు



*భువనగిరి జిల్లా బ్యూరో*

భువనగిరి పట్టణ కేంద్రంలోని నిర్మల ఆసుపత్రిలో జమీలపేట గ్రామానికి చెందిన రాణి అనే మహిళకు 4 కేజీల కణితిని డాక్టర్ ప్రశాంత్ కుమార్, డాక్టర్ మధు కుమార్, డా. ఆర్.దివిజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి కణితిని తొలిగించారు. ఆపరేషన్ అనంతరం రాణి కుటుంబ సభ్యులు నిర్మల హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యారంగం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది

## - పట్నం కపిల్

*భువనగిరి జిల్లా బ్యూరో*



భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించారని తెలిసి దాన్ని విరమించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీకి స్థలం కేటాయించారని మాకు తెలిసింది దయచేసి ఆ మైదానాన్ని క్రీడా ప్రాంగణంగాను,విద్యా ప్రాంగణంగాను ఉంచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. భువనగిరి నగరంలో ఏకైక మైదానం మాకు అదొక్కటే దయచేసి రెడ్ క్రాస్ సొసైటీ వారికి భువనగిరి నగరంలో వేరే స్థలం కేటాయించాలని అన్నారు. దయచేసి మా మైదానాన్ని రక్షించవలసిందిగా కలెక్టర్‌ని కోరుచున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ పైబడి ఇష్టానుసారంగా వివరిస్తుంది, గతంలో యాదగిరిగుట్ట మెడికల్ కళాశాల తరలించడం ప్రయత్నించడం బిసి గురుకుల డిగ్రీ కళాశాల తరలించడం నిన్నటికి నిన్న మోటకొండూర్ గురుకుల జూనియర్ కళాశాల లోని సిసి గ్రూప్‌ని తొలగించడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఎమ్మెల్యే మీరు వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎలాంటి జోక్యం చేసుకోకుండా అది విద్యారంగానికి ఉండే విధంగా చేయాలి. భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేయండి ఉన్న భువనగిరి ప్రభుత్వ విద్యారంగా సంస్థలు వేరే వారికి ఇవ్వడాన్నికి ప్రయత్నిస్తే యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు , కాంగ్రెస్ నాయకులారా మీకు ఈ ప్రాబ్లం పట్ల చిత్తశుద్ధి ఉంటే విద్యారంగా వ్యవస్థ అభివృద్ధి చెందిన విధంగా చూడాలని ఇలా విద్యారంగా వ్యవస్థను చిన్నబిన్నం చేయడానికి ప్రయత్నించొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, ఎదుగని సంతోష్, గుళ్లన తిరుమలేష్, ఉషాకిరణ్, పెంటబోయిన నాగరాజు, నాగు వినోద్, తుమ్మల నగేష్, పృద్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో స్పెషల్ డ్రైవ్

*భువనగిరి జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 19వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆదేశానుసారం ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. పట్టణంలోని వృత్తి వ్యాపారుల లైసెన్సులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం.2, 3, 4, 5, 10, 11, 12, 19, 21లలో యందు తడి చెత్త అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది. దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది. భువనగిరి పట్టణంలోని వీధి విక్రయదారులను కొత్త సంఘాలు ఏర్పాటు చేయుటకై సర్వే చేయుచు గుర్తించబడిన వారందరినీ సంఘాలుగా ఏర్పాటు చేయుటకు గాను 100 రోజుల ప్రణాళికలో భాగంగా సర్వే చేయడం జరుగుతుంది. ఇటి కార్యక్రమంలో ఇంచార్జి శానిటరి ఇన్స్‌పెక్టర్, ఇంచార్జి టౌన్ మిషన్ కో ఆర్డినేటర్, కమ్యూనిటి ఆర్గనైజర్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.




# 15వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



చిట్యాల, మేజర్‌న్యూస్ : యోగ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగా అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే, యోగా కార్యక్రమాలు చేయించారు. కొన్ని రకాల ట్రిప్స్ ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు. ఈ సందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ 15వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ యొక్క యోగ కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనేటి యాదగిరి, మేడబోయిన శ్రీను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలో




పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కళాశాలలో శుక్రవారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యం కోసం యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శారీరక మానసిక వికాసానికి యోగ అత్యుత్తమమైనదన్నారు. అనం తరం విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయించారు.

# ఘనంగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్దలు, మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ జానారెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన సేవల్ని కొనియాడారు. నేటి రాజకీయాల్లో మచ్చలేని రాజకీయ నాయకుడు జానారెడ్డిని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య,మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కమతం జగదీశ్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొత్త నాగరాజు, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, కంచర్ల జగదీష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పగిళ్ళ లాలయ్య, సీనియర్ నాయకులు ఎరెడ్ల వెంకట్ రెడ్డి,యాదగిరి రెడ్డి, బొలుసాని హరి, గుండెబోయిన కిరణ్, కన్నెబోయిన సత్తయ్య, నారబోయిన నరసింహ, అంబేద్కర్, తిరుపతి, కట్ట నరసింహ, తిరుపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మూవీ షూటింగ్

## ఈటీవీ ప్రభాకర్, చిత్రం శ్రీను రాకతో కొత్త కళ





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : బట్లపల్లి గ్రామానికి చెందిన సురిగి వెంకట్ గౌడ్ దర్శకత్వం వహిస్తున్న గ్రామపంచాయతీ మూవీ మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ ఆహ్లాదకరమైన కొండల మధ్య గత కొన్ని రోజుల నుంచి రూపుదిద్దుకుంటుంది. చాప కింద నీరుల స్లోగా నడిచిన సినిమా షూటింగ్ రోజు రోజుకి వేగం పుంజుకుంటుంది. సీనియర్ నటుడు ఈటీవీ ప్రభాకర్ సినిమా షూటింగ్ సెట్లో సందడి చేశారు. తన కూతురు దివిజా ప్రభాకర్ హీరోయిన్‌గా నటిస్తుండడంతో ఆయన షూటింగ్ స్పాట్ కి రావడంతో సెట్లో ఒక్కసారిగా నూతన ఉత్సాహం అలుముకుంది. దానికి తోడు చిత్రం శ్రీను ఈ సినిమాలో ఒక కీలకమైన రోల్ చేస్తుండడంతో ఆయన చిత్రీకరణలో పాల్గొన్నారు. మూవీ చిత్రీకరణ జరుగుతుందని సమాచారం తెలియగానే చుట్టుపక్కల మండలాల నుంచి ప్రజలు షూటింగ్ చూడడానికి రావడంతో వెకేపల్లి గ్రామం ఒక్కసారిగా మరల వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ ఫ్లోరిన్ మండలంగా పేరు నమోదు చేసుకున్న మర్రిగూడ మండలం గ్రామపంచాయతీ సినిమా షూటింగ్ మొత్తం మర్రిగూడ మండల పరిసర ప్రాంతాల్లో రూపు దిద్దుకుంటూ మండలాన్ని సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేసిన సురిగి వెంకట్ పై ఇక్కడి ప్రాంత ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. శ్రీకర స్టూడియో బ్యానర్ పై చిలకపాటి ప్రియతమ్ సినిమాని నిర్మిస్తుండగా, చరణ్ అర్జున్ మ్యూజిక్ డైరెక్టర్, డిఓపి శ్యామల భాస్కర్, మహేష్ తదితరులు ఉన్నారు.



# నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయ ప్రారంభోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రాయగిరి రోడ్డుకు ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ఎదురుగా, పాత వివేరా హెూటల్ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ కార్యాలయాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు ఎం హనుమంతరావు డిసిపి అక్షాంశ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.మనోహర్లు కలిసి ప్రారంభిస్తారు. ఉదయం 9:30 గంటలకు తొలుత ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్ర మాన్నీ ప్రారంభిస్తారు. ఆ తదుపరి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ భువనగిరి శాఖ తోడ్పాటుతో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా, డివిజన్, భువనగిరి పట్టణ, మండల శాఖల ప్రతినిధులు రక్తదానం చేస్తారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ జిల్లాలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు చేపడుతుంది. ముఖ్యంగా గ్రామాలలోని నిరుపేదలైన వృద్ధుల కోసం తమ సంచార వాహనం ద్వారా ఇప్పటికే సుమారు 125 ఉచిత వైద్య శిబిరాలను గ్రామాలలో ఏర్పాటుచేసి వందలాదిమంది వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించాము. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో యువతకు రక్తదానం మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రక్తదాన శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ముందుందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. రక్తదాన శిబిరాలను నిర్వహించడంలో రెండు పర్యాయాలు మన జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి గవర్నర్ అవార్డులు అందుకున్నారు. ఎక్కువ సార్లు రక్తదానం చేసిన ప్రతినిధులు పలువురు గవర్నర్ అవార్డులు అందుకున్నారు. రక్తదానాలను నిర్వహించి, ప్రోత్సహించడంలో మా డివిజన్ చైర్మన్, వివేరా హెూటల్ అధినేత సద్ది వెంకటరెడ్డి కూడా గవర్నర్ అవార్డు అందుకోవడం విశేషం. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా రెడ్ క్రాస్ పేదలకు తార్పాలిన్లు అందజేస్తుంది అగ్ని ప్రమాదాలు సందర్భంగా బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థిక, వస్తురూపేన సహాయం అందిస్తుంది. ముఖ్యంగా యువతను సేవా మార్గంలో నడిపించాలన్న లక్ష్యంతో కళాశాలలో యూత్ రెడ్ క్రాస్, పాఠశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తుంది. పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, గుండె నొప్పులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన అటువంటి చర్యలు మీద సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. ప్రథమ చికిత్సల మీద అవగాహన కల్పిస్తుంది. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా విరాళాలు సేకరించి పేదలను ఆదుకుంటుంది. పౌరపాలికల్లోని పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాములు సబ్బులు శానిటైజర్లు తదితరాలను అందిస్తుంది.

# గోడకొండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. 29 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసినట్లు పంచాయతీ సెక్రెటరీ జరుపుల పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపిటిసి పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాస భాస్కర్, మద్దెల కృష్ణ, ముడిగా మల్లేష్, పాలకుర్ల కృష్ణ, మహేష్, పిఎసిఎస్ డైరెక్టర్ శీను, లబ్ధిదారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్ బాలికలకు అవగాహన



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల స్కూల్ మరియు మోడల్ స్కూల్‌లలోని బాలికలందరికీ బాలిక సాధికారత పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇందులో ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు. మిషన్ వాత్సల్య పథకం, కిషోర బాలికా విద్య, బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, పోషణ విద్య, ఆడపిల్లలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, కిషోర ప్రాయంలో జరిగే మార్పుల గురించి అవగాహన కల్పించారు. అలాగే దత్తత తీసుకునే విధానం, పోక్సో చట్ట గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు పార్వతి, సుగుణ, అంజమ్మ, రాము, కురంపల్లి స్కూల్ టీచర్ విజిత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అస్మా, కస్తూర్బా గాంధీ స్కూల్ ఆఫీసర్ వాసవి, శిరీష, యాదయ్య, వి.పద్మావతి, స్కూల్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు ముందస్తు చర్యలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్‌పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో టిబి షుగర్ వ్యాధుల నివారణకై మండలంలో వివిధ గ్రామాలలో జరుగుతున్న క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధూపహాడ్ లింగాల గ్రామాలలో టీబీ షుగర్ వ్యాధుల నివారణకు ప్రత్యేక క్యాంపులు మండల వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ప్రత్యేక క్యాంపు నిక్షయ్ శివిర్-2క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్‌లో 55 మంది నుండి కళ్ళే (తెమడ) నమునాలను సేకరించి సిబినాట్ ల్యాబుకు పంపడం జరిగింది అని తెలిపినారు. క్యాంపుకు వచ్చినవారికి షుగర్, రక్త పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. క్షయవ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు తీసుకోవాలని, వారం రోజులుగా రాత్రి పూట జ్వరం, ఎడతెర్పి దగ్గు, తేమడలో రక్తపు చారలు రావడం, ఆకలి మందగిచడం, బరువు తగ్గటం వంటి లక్షణాలలు ఉన్నచో అనుమానిత క్షయ లక్షణాలుగా గుర్తించి మీ సమీప ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లను సంప్రదించండి లేదా ప్రాథమికఆరోగ్యకేంద్రం పెన్పహాడ్ లో సంప్రదిచి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ ఐతే క్షయ మందులు ఉచితంగా 6 నెలలు ప్రా.ఆ.కే. పెన్పహాడ్ లో ఇస్తారు అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు. శ్రీనివాసులు ఎంపిఎచ్ఈఒ, లింగాల రాజు ఎల్టి, ఎం. ఫ్లిన్సీ ఎస్ ఎస్టీఎస్,ఎంపిఎచ్ఎ(ఎఫ్) సుజాత, ఎపిఎచ్ఏలు మిరియాల. రమేష్, పెండెం మధు, 102పైలెట్ బి.నరేష్, ధూపహాడ్ పంచాయితీ కార్యదర్శి స్వప్న, లింగాల కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య, ఆశా కార్యకర్తలు శారద, కనకమ్మ, ఇందిర, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామప్రజల పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పార్టీ ఆఫీస్‌లో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, కోదాడ కిసాన్ సెల్ అధ్యక్షులు బసవయ్య సీనియర్ నాయకులు జానకి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ గౌడ్, మండవ శ్రీను, చింతకాయల నాగరాజు, మునగాలేటి చంద్రశేఖర్, వెంకట్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, జాతీయ కాంగ్రెస్ పార్టీ కమిటీలో



తెలంగాణ రాష్ట్రం నుండి కీలక నేత ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధ ఆశ్రమంలో వృద్ధులకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండవ చంద్రయ్య ఆధ్వర్యంలో వికలాంగులకు అల్పాహారం కోడిగుడ్లు, పాలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిర అనాధాశ్రమ నిర్వహకురాలు, నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ జ్యోతి, లిఫ్టు వాచ్‌మెన్ మండవ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

***హుజూర్‌నగర్ రూరల్ :*** అనునిత్యం ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరా సెంటర్ నుండి భారీ బైక్‌ర్యాలీగా బయలుదేరి ఏరియా హాస్పటల్‌లో కేక్ కటింగ్, మెగా రక్తదాన శిబిరం, జైల్లో ఖైదీలకు పండ్లు పంపిణీ, ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక చేసినంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్, ముఖ్యనాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరెన్నో మంచి ఉన్నత పదవుల్లో ఉండాలని ఆకాంక్షించారు .కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






***కోదాడ :*** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రవేశపెట్టిన సన్న



బియ్యం సృష్టికర్త, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి ప్రదాత భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ, గ్రామాన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారాసీతయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

***ఎర్నేని బాబు ఆధ్వర్యంలో...***



మాజీ సర్పంచ్ వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, రావెల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

***మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం***

కోదాడ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, పారా సీతయ్య వంగవీటి రామారావు, చక్కెర చిన్నపరెడ్డి, పాల్గొన్నారు. అదేవిధంగా 21వ వార్డులో మాజీ కౌన్సిలర్ కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుక నిర్వహించారు. వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగం రూరల్ :*** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో



ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలసి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, బ్లాక్ ఐఎన్‌టియూసి అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్‌రెడ్డిలు కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత మంత్రి ఉత్తమ్ అన్నారు. గృహనిర్మాణశాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉండి ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయించి సన్నబియ్యం అందించిన అభివృద్ధి ప్రధాత మంత్రి ఉత్తమ్ అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి మండల అధ్యక్షుడు మేళ్లచెర్వు ముక్కంటి,పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, షేక్ తాహేర భేగం, రాయపూడి పుల్లమ్మ, షేక్ వహీదా, ఆదేపు పద్మ, షేక్ రంజాన్, బారే లింగమ్మ, జానమ్మ, మహిబ్,యల్లావుల సత్యావతి పాల్గొన్నారు.

***జెప్సీ అనాధశ్రమంలో...***

పట్టణంలోని జెప్సీ అనాధశ్రమంలో రాష్ట్ర నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఐఎన్‌టియూసి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధ పిల్లల మధ్య కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, మాజీ కౌన్సిలర్ జక్కుల శంభయ్య పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ అప్పును మాఫీ చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ అప్పును మాఫీ చేసి, నూతన క్యాష్ క్రెడిట్ మంజూరు ఇప్పించి చేనేత సహకార సంఘాలను బ్రతికించాలని కోరుతూ స్థానిక చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీఎస్ డీడీసి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మోత్కూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జల్ది రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ కేవలం 50 కోట్ల రూపాయల లోపు మాత్రమేనని, ఈ క్యాష్ క్రెడిట్ అప్పును మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్‌లు మంజూరు చేస్తే చేనేత సహకార సంఘాలకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. టెస్కోను పునరుద్ధరించి చేనేత సహకార సంఘాల ద్వారా బట్టలు కొనుగోలు చేస్తే, చేనేత కార్మికులకు పని కల్పించటమే కాక ఉపాధి అవకాశం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో చేనేత రాష్ట్ర నాయకులు రాపోలు నర్సింహా, సిరిపురం, చౌటుప్పల్, నకిరేకల్ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు అప్పం రామేశ్వరం, కందగట్ల బిక్షపతి, చిలుకూరి లక్షినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేను నోరు తెరిస్తే ప్రతిపక్షాల చిల్లర నాయకులు బయట తిరగలేరు

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నేను నోరు తెరిస్తే ప్రతిపక్షాల చిల్లర నాయకులు ఒక్కరోజు బయట తిరగలేరన్నారు. పాలేరులతో బురద చల్లే ప్రయత్నం చేస్తే అది మీ మీదే పడుతుందన్నారు. నన్ను ఎదుర్కొనే దమ్ము లేక శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాబలంతో 50 వేల మెజార్టీతో మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టన్నారు. నా మీద రాళ్లు వేసిన అవి పూలే అ వు తా య్ ం న్నా ం్ ం అవుతాయన్నారు. ధైర్యం ఉంటే నాతో రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. నీ వ్యక్తిగత చరిత్ర నేను బయట పెడితే 100 సార్లు ఉరి వేసుకుంటారన్నారు. ఎమ్మెల్యే కాకముందుకు ఎన్నో ఐటి దాడులు జరిపించారని అయినా నేను బెదరలేదన్నారు. పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారాని, మీ పదేళ్ల పాలనలో కానీ అభివృద్ధిని 18 నెలలో చేస్తుంటే ఓర్వలేక కళ్ళతో నిప్పులు చిమ్ముకుంటున్నారు. మీ పాలనలో వాసాలమర్రిలో ఇల్లులు కూలగొడితే మొన్న నేను 200 ఇండ్లకు పట్టాలు ఇచ్చి ముగ్గు పోసి పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న అన్నారు. 10 ఏళ్లు దోచుకున్నారు దాచుకున్నారు. ఇంకా సరిపోలేదా ? ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు చేతకాని వాళ్ళు చేస్తారు. అభివృద్ధిపై. మాట్లాడండి మీ అసలు రంగు బయటపడుతుందన్నారు.

# అంగన్‌వాడి 7లో అక్షర అభ్యాసం కార్యక్రమం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అంగన్‌వాడి 7వ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అంగన్ వాడి సూపర్‌వైజర్ గోదా ధనమ్మ పాల్గొని మాట్లాడుతూ మూడు నుండి ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపాలని ఆమె కోరారు. అంతేకాకుండా పిల్లలకు అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహారం చిన్నారులకు అక్షర అభ్యాసం నేర్పించడం జరుగుతుందని అందు వలన పిల్లలు శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగమణి పిల్లల తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జీవో నెం 7 ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమ పారదర్శకత ను నిరూపించుకోవాలని కోరారు. ఇండ్ల లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, వాటిని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేసి, బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు భాద్యతలు వహించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసిధ్న వస్తుందని ఆయన హెచ్చరించారు. అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమారస్వామి, నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, పంది నరేష్, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ, కందగట్ల గణేష్, కోనేటి రాములు, నకిరేకంటి రాములు మాదరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హాలియా పెద్ద మస్జీద్ నూతన కమిటీ నియామకం

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలో సాగర్ రోడ్డులో గల పెద్ద మసీదు-ఏ-మునవ్వరా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ అజీమొద్దీన్‌ను ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా కమిటీ ఉపాధ్యక్షులుగా ఎండి.అబ్రార్ మొహినుద్దీన్, ఎండి.అసిఫ్ ఖాన్, షేక్ గౌస్ బాబా, సెక్రటరీగా డాక్టర్ ఎండి.జాహేద్, జాయింట్ సెక్రటరీగా షేక్ గౌస్ (ఎలక్ట్రీషియన్), క్యాషియర్‌గా షేక్.మహిముద్‌ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా హబీబ్, ఎండి.ఖలీల్, షేక్.ఖాదర్ బాబా ఎండి.నాసర్ (చికెన్ సెంటర్) షేక్.ఇమ్రాన్, ఎండి.సల్మాన్, ఎండి.అబ్దుల్లా, ఎండి.రఫీ, షేక్ నాసర్, బాబా సల్మాన్, రఫీ, ఇక్బాల్ జాఫర్, లతీఫ్‌లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.



## సరైన పోషకాహారం తీసుకోకపోవడం.. ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా లేకపోవడంతో

# శిశు మరణాలు జరుగుతున్నాయి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*





సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా లేకపోవడం వల్ల శిశు మరణాలు సంభవించేందుకు అవకాశాలు ఉన్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంత మహిళల్లో వీటి పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దేవరకొండ డివిజన్ పరిధిలో సంభవించిన శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదం ఎక్కువగా ఉండే ప్రసవ కేసులను పరిశీలించినట్లయితే వెంట వెంటనే గర్భం దాల్చడం వల్ల పుట్టబోయే బిడ్డ సరైన విధంగా పుట్టకపోవడం, బరువు తక్కువగా పుట్టడం, ఇతర అవలక్షణాలతో పుట్టడం, లేదా అనారోగ్యంతో పుట్టడం వల్ల పుట్టిన తర్వాత మరణించేందుకు ఆస్కారాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఇలాంటివి సంభవించకుండా ఉండేందుకు గాను గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు, తల్లిదండ్రులు, అత్తమామలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రసవానికి ప్రసవానికి మధ్య దూరం ఎక్కువగా ఉండే విధంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించేలా చూడాలని, అదేవిధంగా పౌష్టికాహార లోపం కారణంగా పుట్టిన శిశువు మరణించేందుకు అవకాశాలు ఉన్నందున సరైన పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. పౌష్టికాహారం విషయమై ఇది వరకే దేవర కొండ ప్రాంతంలో పోషణ అభియాన్ సందర్భంగా ఏలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో ప్రదర్శనల తో సహా వివరించడం జరిగిందని చెప్పారు. అయినప్పటికీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ,ఏ ఎన్ ఎం లు ఇల్లిల్లు తిరిగి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . అంగన్వాడి కార్యకర్తలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఎక్కడైనా శిశు మరణాలు సంభవిస్తే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఇకపై సబ్ సెంటర్ వారీగా తాను సమీక్ష నిర్వహిస్తానని, సబ్ సెంటర్ వారీగా వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని, శిశు మరణం లేదా మాతృ మరణం సంభవిస్తే అందుకు గల కారణాలన్నింటిని అధ్యయనం చేసి సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త మాతృనాయక్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు.

# పెన్షనర్ల నూతన భవన ప్రారంభోత్సవానికి తరలిరండి

చిట్యాల, మేజర్‌న్యూస్ : టప్రా పెన్షనర్ల రాష్ట్ర నూతన భవనం ఈనెల 22 ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌కు సమీపంలో ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, సంఘం సీనియర్ నాయకులు ప్రభాకర్ నాయర్, ఎంఎన్ రెడ్డి, కుమార్, ఆంజనేయులు, మారం జగదీశ్వర్ ఏలూరు శ్రీనివాసరావు, విజయ భాస్కర్, ఆర్ రమేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## సివిల్ వివాదాలు, న్యాయస్థానాల్లో విచారణ ఉన్న సివిల్

# కేసులలో పంచాయతీ కార్యదర్శులు జోక్యం చేసుకోకూడదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాలు, న్యాయస్థానాలలో విచారణలో ఉన్న సివిల్ కేసులలో జోక్యం చేసుకోకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఒక వేళ ఎవరైనా పంచాయతీ కార్యదర్శి ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాల్లో, ముఖ్యంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో జోక్యం చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొన్ని సందర్భాల్లో, న్యాయస్థానాల్లో విచారణ జరుగుతుండగానే పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద స్థలాల్లో/ఇళ్లలో ఇంటి నంబర్లు కేటాయించడం లేదా ఏకపక్ష నిర్ణ యాలు తీసుకోవడం వల్ల గ్రామస్థాయిలో న్యాయపరమైన సంక్లిష్టతలు పెరిగి, వివాదాలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు అనధి కారికమైనవిగా, పరిపాలనా హోదాకు అతీతమైనవిగా పరిగణించబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇవి న్యాయ ప్రక్రియలకు భంగం కలిగించడమే కాకుండా, పంచాయతీరాజ్ శాఖకు, జిల్లా యంత్రాంగాయానికి అనవసరమైన న్యాయ పరమైన సమస్యలను తెచ్చిపెడుతున్నాయని, అలాగే ప్రజలనుండి విమర్శలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. అందువల్ల పంచాయతీ కార్యదర్శులు వివాదాస్పద ప్రాంతాల్లో/ఇళ్లలో లేదా లిటిగేషన్ ఉన్న సందర్భాల్లో ఇంటి నంబర్లు లేదా ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ఇలాంటి అనధికారిక చర్యలను జిల్లా యంత్రాంగం ఇకపై సహించబోదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ విషయంపై ఎంపిడిఓలు, ఎం పిఓలు పై సూచనల పై పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అదేశించారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలో మెరుగైన ఆర్థిక వ్యవస్థ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం 11 సంవత్సరాల కాలంలో 14వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి చేరుకుందని భారత్ కార్యక్రమ పట్టణ ఇన్ ఛార్జ్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా, పట్టణ ప్రబారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడా మంజుల అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుండి పాకిస్తాన్ పెంచి పోషించిన ఉగ్రవాదుల స్థావరాలను 30 నిమిషాల్లో నేలమట్టం చేసి, 3 రోజుల్లో పాకిస్తాన్‌ను కాల బేరానికి తీసుకొచ్చారని, రక్షణ రంగ సైనికులకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ఇవ్వలేని దుస్థితి నుంచి 80 వేల కోట్ల రక్షణ ఉత్పత్తుల ఎగుమతి స్థాయికి చేరుకుందని, జాతీయ రహదారులు రెండింతలు అయ్యాయని, అన్ని వర్గాల సంక్షేమం కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, తిరుమలగిరి రూరల్ అధ్యక్షుడు బంగారి రాజు, నాయకులు కందుకూరి ప్రకాష్, విజయలక్ష్మి, దశరథ, సత్యనారాయణ, మల్లేశం, శ్రీధర్, సోమేశ్వరి, శ్రీను, వెంకన్న, మాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

